తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
సోమవారం
15 సెప్టెంబర్ 2025
పేజీలు : 08
Follow :



## అందినంత దోచుకున్న ధర్మారెడ్డి

- గత ప్రభుత్వంలో అభివృద్ధి ముసుగులో దోపిడీ
- మాజీ ఎమ్మెల్యే విమర్శలు బాధ్యతారాహిత్యం
- ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేస్తున్నాం
- విలేకరుల సమావేశంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ధ్వజం

**పరకాల, సెప్టెంబర్ 14 (జనం సాక్షి):** పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజకీయ లబ్ధిపొందాలని కెసిఆర్ కుటుంబం నుండి మొదలు నియోజకవర్గ నాయకులకు ఫ్యాషన్ అయిపోయిందని అన్నారు.

వార్త మెయిన్ 7లో

## కాజ్‌వే మరమ్మతులకు నిధులు కేటాయింపు

- 'గౌరారం వాగు పై వంతెన నిర్మాణం ఎన్నడో' అన్న శీర్షికన వచ్చిన జనంసాక్షి కథనానికి స్పందించిన మంత్రి సీతక్క...
- 5 లక్షలు నిధులు కేటాయించిన మంత్రి సీతక్క
- నూతన వంతెన నిర్మాణానికి కోటి 50 లక్షల రూపాయల నిధులు కేటాయింపు

**మంగపేట సెప్టెంబర్ 14(జనంసాక్షి) :** మండలంలోని కొత్తూరు మోట్లగూడెం, బొంబాయిగూడెం గ్రామాల మధ్యనున్న గౌరారం వాగుపై ఉన్న కాజ్వే ఇటీవల కురిసిన భారీ వర్షాలతో వరద ప్రవాహానికి పూర్తిగా కొట్టకపోయిన కాజ్వే వల్ల రెండు గ్రామాల ప్రజలకు పూర్తిగా వాహనాల రాకపోకలు నిలిచిపోయిన విషయం తెలిసిందే. ఈ విషయాన్ని శనివారం జనంసాక్షి దినపత్రికలో ' గౌరారం వాగుపై వంతెన నిర్మాణం ఎన్నడో..' అని ప్రచురించగా మంత్రి సీతక్క స్పందించారు.



వార్త మెయిన్ 7లో



### గౌరారంవాగు పై వంతెన నిర్మాణం ఎన్నడో....!

- రెండు గ్రామాల మధ్య పూర్తిగా నిలిచిన వాహనాల రాకపోకలు
- వరద నీటితో రైతన్నలకు తప్పని తిప్పలు

**మంగపేట సెప్టెంబర్ 12(జనంసాక్షి):** మండలంలోని కొత్తూరు మోట్లగూడెం గ్రామపంచాయతీ పరిధిలో గల గౌరారంవాగు ఉధృతంగా ప్రవహించడంతో ఆ వరద దాటికి కొత్తూరుమోట్లగూడెం, బొంబాయిగూడెం రెండు గ్రామాల మధ్య రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. శుక్రవారం బొంబాయిగూడెం గ్రామ రైతులు తమ పంటలకు అవసరమయ్యేటువంటి యూరియా, ఇతరత్రా పురుగు మందులను తరలించేందుకు తీవ్ర అవస్థలకు గురయ్యారు. గతంలో గౌరారంవాగు ఉధృతంగా ప్రవహించడంతో వాగుపై నిర్మించినటువంటి కాజ్వే పూర్తిగా కొట్టుకపోగా అధికారులు ప్రమాద స్థలం అని హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారు. కానీ శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టకపోవడంతో అప్పటినుండి రైతన్నలకు, ఇతరత్రా అత్యవసర పరిస్థితుల్లో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని వారు వాపోయారు. గత వర్షాకాలంలో అధికారులు వాగు పై వంతెన నిర్మాణం కోసం ఎస్టిమేషన్ వేశారని గ్రామస్తులు తెలిపారు. కానీ నేటి వరకు కూడా ఎటువంటి నిర్మాణ పనులను చేపట్టకపోవడంతో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా వాగుపై ఉన్న కాజ్వే పూర్తిగా కొట్టుకపోవడంతో రైతన్నలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వారు వాపోయారు. పంటకు సంబంధించిన ఎరువులను తరలించాలంటే వాగుకు ఇటువైపున ఒక వాహనం.. వాగుకు అటువైపున ఒక వాహనం (ట్రాక్టర్) పెట్టి వరద నీటిలోనే ఎరువులను మోసుకుంటూ వెళ్లి వాహనంలో వేసి తరలిస్తున్నామని వారు తెలిపారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి గౌరారం వాగు పై వంతెన నిర్మాణాన్ని చేపట్టాలని వారు కోరారు.

జనంసాక్షి 13 Sep 2025 - Page 7 https://epaper.janamsakshi.org/clip/394613

## యూరియా టోకెన్ల కోసం వెళ్తూ ఇద్దరు రైతులు మృతి

**గూడూరు, సెప్టెంబర్14 (జనంసాక్షి):** యూరియా బస్తాల టోకెన్ల కోసం వెళ్తుండగా రోడ్డు ప్రమాదం జరిగిన సంఘటనలో ఇద్దరు రైతులు మృతి చెందారు. మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం జగన్నాయకు లాగూడెం క్రాస్ రోడ్ వద్ద 365 జాతీయ రహదారిపై ఉదయం ప్రమాదం జరిగింది.

వార్త మెయిన్ 3లో

## డైలీవేజ్ వర్కర్స్ యూనియన్ జేఏసీ ఆధ్వర్యంలో మూడో రోజు నిరవధిక సమ్మె

- గిరిజన సంక్షేమ శాఖ డైలీ వేజ్ వర్కర్లను పర్మినెంట్ చేయాలి
- కలెక్టర్ సర్క్యులర్ ప్రకారం జీతాలు చెల్లించాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు తుమ్మల వెంకటరెడ్డి డిమాండ్

**ములుగు ప్రతినిధి, సెప్టెంబర్ 14(జనంసాక్షి) :** గిరిజన సంక్షేమ హాస్టల్ ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న డైలీవేజ్ వర్కర్లను పర్మినెంట్ చేయాలని. కలెక్టర్ సర్కులర్ ప్రకారం వేతనాలు చెల్లించాలని, జీతాలు తగ్గిస్తూ ఇచ్చిన జీవో నెంబర్ 64 వెంటనే రద్దు చేయాలని, పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్స్ తో హాస్టల్ వర్కర్లు గత రెండు రోజులుగా ఐటీడీఏ ముందు నిరవధిక సమ్మె చేస్తా ఉంటే కనీసం హాస్టల్ వార్డెన్ గాని ఉన్నత అధికారులు గానీ కనీసం పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశాడు. సిపిఎం పార్టీ జిల్లా కమిటీగా సంఘీభావం తెలియజేస్తూ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఏ ప్రభుత్వం అయినా వేతనాలు పెంచుతుందని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం తగ్గించే విధంగా నిర్ణయాలు చేసి హాస్టల్ వర్కర్ల కు అన్యాయం చేస్తున్నారని గత అనేక సంవత్సరాలుగా వేతనాలు చెల్లిస్తూ ఇప్పుడు వేతనాలు తగ్గించడం కోసం గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 64 ను ఆర్థిక శాఖ పేరుతో ప్రభుత్వం వేతనాలు తగ్గింపునకు చర్యలు తీసుకోవడం వర్కర్ల పట్ల సవతి తల్లి చూపడమేనని ప్రభుత్వం పై మండిపడ్డారు. వెంటనే జీవో నెంబర్ 64 ఉపసంహరించుకొని గతంలో ఏ విధంగా వేతనాలు చెల్లించారు కలెక్టర్ ఆధారంగా చెల్లించే విధంగా ట్రెజరీలకు మార్గదర్శకాలను విడుదల చేయాలని కూడా డిమాండ్ చేశారు. ప్రమాద బీమా 10 లక్షల రూపాయలు ఇవ్వాలని. 5 లక్షల రూపాయలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని. అంత్యక్రియలకు అయ్యే ఖర్చు 50 వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు.




హాస్టల్ వర్కర్స్ ఉదయం నాలుగున్నర ఐదు గంటలకు హాస్టల్కు వస్తేనే స్కూలుకు వెళ్లే సమయం వరకు టిఫిన్ లాంటివి తయారుచేసి పిల్లలకు తల్లిదండ్రుల కన్నా ఎక్కువ చూసుకుంటూ సాయంత్రం రాత్రి 8 గంటల వరకు వంట పాత్రలు కడిగి మొత్తం సర్ది వెళ్లేవరకి ఇంటికి 10 గంటలవుతావుంది. అయినప్పటికీ వర్కర్ల పట్ల అధికారులకు కానీ ప్రభుత్వానికి గాని కనీసం జాలి కనికరం కలగట్లేదని కూడా ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే జేఏసీ నాయకులను చర్చలకు ఆహ్వానించి హాస్టల్ వర్కర్స్ న్యాయమైన కోరికలను పరిష్కరించాలని లేనిపక్షంలో జేఏసీ ఆధ్వర్యంలో చేస్తున్న పోరాటానికి సిపిఎం పార్టీగా రాష్ట్రవ్యాప్తంగా సంపూర్ణ మద్దతు తెలియజేసి సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం కొనసాగిస్తారని వారికి మేము అండగా ఉంటామని కూడా వర్కర్లకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మల్లెల జయలక్ష్మి కొప్పుల కమల సంతోష్ జి సత్యం సాంబయ్య ఎస్ మాణిక్యం నవత తాటి రమణయ్య లతోపాటు 20 మంది హాస్టల్ వర్కర్లు పాల్గొన్నారు.

## కామ్రేడ్ వీరేశంకు కన్నీటి వీడ్కోలు

- తుది శ్వాస వరకు కమ్యూనిస్టుగా జీట్టబోయిన వీరేశం...

**కొత్తగూడ సెప్టెంబర్ 14 (జనంసాక్షి) :** సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ గూడూర్ డివిజన్(కొత్తగూడ, బయ్యారం, గంగారం) కార్యదర్శి కామ్రేడ్ సూర్యం,పార్టీ మండల నాయకులు రాయుడు, శంకర్, జక్కుల సమ్మయ్యలు ఎంచగూడెం గ్రామానికి చెందిన జీట్టబోయిన వీరేశం అన్న పార్థివ దేహం పై అరుణ పతాకాన్ని కప్పి పూలమాల వేసి నివాళి అర్పించడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ విప్లవోద్యమంలో నిబద్ధత కలిగిన విప్లవ కమ్యూనిస్టు కార్యకర్తగా కామ్రేడ్ వీరేశమన్న పని చేశాడని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సభ్యులుగా ఉండి అనేక పోరాటాలలో భాగస్వామ్యమై పోరాటాల్లో పాల్గొనడం జరిగిందని అన్నారు. కామ్రేడ్ వీరేశమన్న తను పార్టీలో చేరి,4 దశాబ్దాల పాటు పని చేసారని నిర్బంధాలను ఎదుర్కొంటూ పోలీస్ దెబ్బలను తట్టుకొని తన ఆశయ సాధన కోసం చివరి వరకు కమ్యూనిస్టుగా నిలిచిన వ్యక్తి తను క్రమశిక్షణ, దృఢదీక్షతో బాధ్యత అప్పగించిన నిర్వహించాడని వారు కీర్తించారు. క్రమక్రమంగా కార్యకర్తగా



అభివృద్ధి అయ్యి,పార్టీలో సిద్ధాంత పరంగా తన అధ్యయనాన్ని అభివృద్ధి చేసుకున్నాడని వారు అన్నారు. రాజకీయాలలో నిలకడగా సుదీర్ఘ కాలం ప్రయాణించి, క్రమ శిక్షణకి మారు పేరుగా మారాడన్నారు. పార్టీ విధానాలను క్రమశిక్షణ గల సైనికునిగా కార్యక్రమాలలో పాల్గొనేవాడు. మట్టిలో మాణిక్యం కామ్రేడ్ వీరేశమన్న అని గుర్తుచేశారు. ఆదివాసీల సమస్యలపై ముఖ్యంగా పోడు భూములు ప్రజలకే దక్కాలని అవిరామరంగా పోరాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న అడవి చట్టాల అపహరణకి వ్యతిరేకంగా పోడు రైతులను ఏకం చేసి వాటి రక్షణ కోసం బలమైన ఉద్యమాన్ని నిర్మించడానికి అహర్నిశలు కృషి చేసారని అందుకే కా వీరేశమన్న భూమిలో విత్తనంలా మిగతా 8లో..

# దారి ఇట్లా.... వెళ్ళేది ఎట్లా



**నల్లబెల్లి, సెప్టెంబర్ 14 (జనంసాక్షి):** మండలంలోని రుద్రగూడెం జడ్పిహెచ్ఎస్ పాఠశాలలోని ప్రధాన రహదారి బురద మయంగా మారింది. చిన్నపాటి వర్షానికే వర్షపు నీరు గుంతలలో చేరి బురదగా మారుతుంది. పాఠశాలలోకి వెళ్లాలంటే విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి మరమ్మత్తు పనులు చేపట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# అమ్మఒడి ఆధ్వర్యంలో అన్నదానం



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 14, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తా వద్ద ఆదివారం అమ్మఒడి ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు. ఈ సందర్భంగా అమ్మఒడి అన్నదాత ప్రాజెక్ట్ వ్యవస్థాపకుడు అజ్మీరా మోహన్, మంచిర్యాల జిల్లా బ్రాంచ్ మేనేజర్, టెక్నో డాన్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ హనుమాండ్ల మధుకర్ మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణంలో ప్రతి ఆదివారం అన్నదానం నిర్విరామంగా కొనసాగించాలనే సదుద్దేశంతో 05/04/2020 రోజున ప్రారంభించామని, బెల్లంపల్లి పట్టణంలో అన్నమో రామచంద్ర అని అలమటించే ఎందరికో ఆకలి తీరుస్తూ బెల్లంపల్లి పట్టణంలో 348వ వారాలు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. నేటి కార్యక్రమం బొడ్డున ముత్యాలు జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యుల పూర్తి సహకారంతో అన్నదాన కార్యక్రమము నిర్వహించామన్నారు. యాచకులకు, నిరుపేదలకు, కూలీలకు, బాటసారులకు, సుమారు 200 మందికి అన్నదానం చేశామన్నారు. ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం సంతోషాన్నిచ్చిం దన్నారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు బొడ్డున సత్యనారా యణ, శ్రీనివాస్, వర్షిత్, పసునూరి రవి, మాటేటి రవి, మరాఠి నవీన్, అమ్మ ఒడి సభ్యులు హనుమాండ్ల సువర్ణ, గన్నెవరం తిరుమల చారి, సిద్ధమల్ల రఘు, మాటూరి వరప్రసాద్, చెందుపట్ల లింగ మూర్తి, ఎండీ ఖదీర్ పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు అల్ఫోర్స్ విద్యార్థుల ఎంపిక

**భైంసా, సెప్టెంబర్13,(జనంసాక్షి):** నిర్మల్ జిల్లా తానూర్ గ్రామంలో ఇటీవల డిస్కవరీ డ్రీమ్స్ స్కూల్ లో జరిగిన 12 సంవత్సరాల జిల్లా స్థాయి యోగా పోటీలలో భైంసా పట్టణ అల్ఫోర్స్ పాఠశాలకి చెందిన విద్యార్థులు పాయల్ ఏడవ తరగతి మొదటి స్థానంలో గోల్డ్ మెడల్ , గౌరీ రెండవ స్థానం సిల్వర్ మెడల్ కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా విద్యా సంస్థల ఛైర్మన్ వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ రాష్ట్ర స్థాయి పోటీలలో మంచి పట్టు సాధించి జాతీయ స్థాయికి పోటీలకు ఎంపిక కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ యోగ ఉపాధ్యాయుడు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై నాయకుల చేరిక



**నేరడిగొండ సెప్టెంబర్14(జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులను చూసి బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ అన్నారు.ఆదివారం రోజున గుడిహత్నూర్ మండలంలోని కొల్హరి గ్రామస్తులకు ఆడే గజేందర్ కండువా కప్పి ఆహ్వానించారు. గుడిహత్నూర్ మండల సీనియర్ నాయకులు బాలాజీ పటేల్, మాజీ ఎంపీటీసీ అంకాతి రవి ఆధ్వర్యంలో నేరడిగొండ మండల కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో ఆడే గజేందర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో కొల్హరి గ్రామస్తులు చేరారు.ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి బోథ్ నియోజకవర్గం లోగుడిహత్నూర్ మండలంలో అభివృద్ధి జరుగుతుం దని ,ప్రజా పాలనలో కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇళ్ల మహిళాలకు ఉచిత బస్సు 200 యూనిట్ల ఉచిత కరెంట్ రైతులకు రుణమాఫీ రైతు భరోసా ప్రతి గ్రామానికి సీసీ రోడ్లు వంటి కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రజా పాలనలో జరుగుతున్న పథకాలను చూసి ఆకర్షితులై అభివృద్ధిలో భాగస్వామ్యం అవ్వాలనే కాంగ్రెస్ పార్టీలో చేరికలు జరుగుతున్నాయని తెలిపారు.చేరిన వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని,మా గ్రామాన్ని మరింతగా అభివృద్ధి చేసుకుందామని ఆదివారం బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినమన్నారు. పార్టీలో చెరిన రాజు అమూల్ పరమేశ్ ఎస్ నాగు అర్జున్ ఆడే విష్ణు చంబులాల్ బి.సునీల్ జాదవ్ రవి మారుతి ముందే తుకారాం దూరన్ రాజు ఉత్తమ్ బి.మాణిక్ రావు, యం అనసూయ భాయి సిహెచ్ అర్చన భాయి సతీష్ ఆడే హీరా భాయి తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఆడే వసంత్ రావు సీనియర్ నాయకులు బాలాజీ పటేల్, మాజీ ఎంపీటీసీ అంకాతి రవి నాయకులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి మైనారిటీ అధ్యక్షుడు వకీల్ ఆత్మ డైరెక్టర్ స్వామి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతరెడ్డి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు హీరా సింగ్ నాయకులు మౌలానా యండి సద్దాం తీగల విలాస్ పాల్గొన్నారు.

# ములుగు దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా గండ్రకోట కుమార్



**ములుగు బ్యూరో,సెప్టెంబర్14(జనంసాక్షి):** ములుగులో జిల్లా కేంద్రంలో అక్టోబర్ 2వ తేదిన దసర శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ధర్మ జాగరణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్న దసరా ఉత్సవాల అధ్యక్షుడిగా గండ్రకొండ కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఆదివారం ఉదయం ములుగు బొడ్రాయి ప్రాంగణంలో ఏర్పాటుచేసిన సమావేశంలో కమిటీ సభ్యుల ఎన్నిక జరిగింది.గత 24 సంవత్సరాలుగా ములుగు జిల్లా కేంద్రంలో విజయదశమి పర్వదినం సందర్భంగా నిర్వహిస్తున్న రావణా సుర వధ కార్యక్రమం ఈ సంవత్సరం కూడా ఘనంగా నిర్వహిస్తామని నూతన కమిటీ సభ్యులు పేర్కొన్నారు.ఈ కమిటీకి ఉపాధ్యక్షులుగా రాస మల్ల శివాజీ,ఓద రాజు గౌడ్, గాధం దేవేందర్,అబ్బు నరేందర్ రెడ్డి, మారబోయిన సంపత్, అనుముల సురేష, గుండెబోయిన రమేష్,ఎలుకతుర్తి శ్రీహరి లు ఎన్నిక కగా ప్రధాన కార్యదర్శిగా గందె రాజు, కార్యదర్శులు గా లకావత్ రాజు కుమార్, జరుపుల పవన్, నూనె శ్రీనాథ్, సహాయ కార్యదర్శిగా రాయంచు నాగరాజు,బైకాని రాజశేఖర్, కుక్కల నాగరాజ ఈ కార్యక్రమానికి కన్వీనర్ గా పాద్య కుమార్. కోశాధికారి మాదరి జనార్ధన్, సహకోశాధికారి పాద్య చంటి,కార్యవర్గ సభ్యులుగా మేడుదుల మమన్,భూమా నరేష్, బోనాల శ్రీనాథ్,లావుడియా రమేష్, శీలమంతుల నరసింహ చారి,కోడిపాక మహేందర్,తమ్మిశెట్టి అరుణ్, దేవనూరి జయప్రకాష్, మీడియా ఇన్చార్జిగా గుగ్గిళ్ళ సృజన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సంవత్సరం ఈ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా హిందూ సంస్కృతి, సాంప్రదాయాల మేల వింపుతో ఘనంగా నిర్వహిస్తామని కమిటీ సభ్యులు పేర్కొన్నారు.ఇంకా ఎవరైనా ఔత్సాహికులు కమిటీని సంప్రదించాలని గండ్రకోట కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరులకు పుష్పాంజలి ఘటించారు




**భూపాలపల్లి, సెప్టెంబర్ 14 (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రైతంగ సాయుధ పోరాట వారోత్సవాలు భాగంగా స్థానిక బస్టాండ్ వద్ద అమరవీరుల స్తూపం వద్ద అరుణ పతకాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ ఎగురవేసి పుష్పాంజలి ఘటించి వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజ్ కుమార్ హాజరై మాట్లాడారు. అంతకంటే ముందు స్థానిక ఏఐటీయూసీ కొమురయ్య భవన్ నుండి అంబేద్కర్ సెంటర్ మీదుగా బస్టాండ్ అమరవీరుల స్తూపం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రైతంగ సాయుధ పోరాట వారోత్సవాలు భాగంగా స్థానిక బస్టాండ్ వద్ద అమరవీరుల స్తూపం వద్ద అరుణ పతకాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ ఎగురవేసి పుష్పాంజలి ఘటించి వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజ్ కుమార్ హాజరై మాట్లాడారు. అంతకంటే ముందు స్థానిక ఏఐటీయూసీ కొమురయ్య భవన్ నుండి అంబేద్కర్ సెంటర్ మీదుగా బస్టాండ్ అమరవీరుల స్తూపం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రైతంగ సాయుధ పోరాట వారోత్సవాలు భాగంగా స్థానిక బస్టాండ్ వద్ద అమరవీరుల స్తూపం వద్ద అరుణ పతకాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ ఎగురవేసి పుష్పాంజలి ఘటించి వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజ్ కుమార్ హాజరై మాట్లాడారు. అంతకంటే ముందు స్థానిక ఏఐటీయూసీ కొమురయ్య భవన్ నుండి అంబేద్కర్ సెంటర్ మీదుగా బస్టాండ్ అమరవీరుల స్తూపం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.మోటపాలుకుల రమేష్, పైస్ల శాంతి కుమార్, అన్నారపు రాజేందర్, జి శ్రీనివాస్, నూకల చంద్రమౌలి, నబి, నేరెళ్ల జోసఫ్, వేముల శ్రీకాంత్, తాళ్ల పోషం, పొన్నగంటి లావణ్య, గోలి లావణ్య, ఎండి యాకూబ్, బొతు కమలాకర్,గోనల తిరుపతి, పల్లెర్ల రజిత, మట్టి కృష్ణ పాల్గొన్నారు.

# మృతుల కుటుంబానికి ఆర్థిక సాయం



**గూడూరు,సెప్టెంబర్14(జనంసాక్షి):** ఇటీవల గూడూరు మండల కేంద్రానికి చెందిన శీలం పద్మ శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి పొదుపు సంఘంలో సభ్యురాలుగా ఉన్న పద్మ అనారోగ్యంతో మృతి చెందగా పొదుపు సంఘం తీర్మానం ప్రకారం సంఘంలో సభ్యత్వం కలిగి ఉన్న సభ్యులు ఎవరైనా మృతి చెందితే,వారి కుటుంబానికి అంత్యక్రియల ఖర్చు నిమిత్తం10000 రూపాయలను కేటాయించి, వారి కుమారుడు శీలం ఉమేష్ ఇంటికి వెళ్లి ఆదివారం సంఘం సభ్యుల ఆధ్వర్యంలో వారికీ అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు చెన్నబోయిన ఉప్పలయ్య, ప్రధాన కార్యదర్శి కన్నబోయిన వెంకన్న,కోశాధికారి ఎం. సత్యనారాయణ,కార్యవర్గ సభ్యులు ధోని యాదగిరి, సభ్యులు ఊట్ల సంపత్ కుమార్,. అంబటి చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

**వెంగంపేట గ్రామంలో:** గూడూరు మండలం వెంగంపేట గ్రామానికి చెందిన అదోండ చంద్రయ్య అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం వారి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి,దహన సంస్కార ఖర్చుల నిమిత్తం తమవంతు సహాయంగా 10000 వేల రూపాయలను వారి కుమారులు ఆదొండ సాయిలు,ఆదొండ యాకస్వామిలకు అందించి, ఎల్లవేళలా కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పిస్తూ,చంద్రయ్య ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు కుందూరు శోభన్ రెడ్డి,రాఘవరెడ్డి, గ్రామ మాజీసర్పంచ్,కాంగ్రెస్ మండల నాయకులు కట్ల భవానివిష్ణు, ఉపసర్పంచ్ బొమ్మగాని దుర్గయ్య,కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బొడ్డు సూర్యనారాయణ,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈర్య నాయక్,వెంకట్ రెడ్డి,ఎర్రబోతుల యాదగిరి,గంధం వెంకన్న,రాగల్ల స్వామి,నానబాల సాయిలు, బద్దుల వెంకన్న, నానబాల రమేష్,బానోత్ రవికుమార్,కందుకూరి వీరాచారీ,జరుపుల బిక్కు, గుగులోత్ జగన్ మంగీలాల్, బానోత్ దశ్రు, గుగులోత్ చక్రు కమలమ్మ, గుగులోత్ రమేష్,గుగులోత్ రాజు, గుగులోత్ సూక్య రాజు, మల్యాల స్వామి, మల్యాల సూరయ్య,బొడ్డు సంతోష్, జరుపుల యాకుబ్,లింగన్న, నానబాల కుమార్, లింగయ్య,మడిపెల్లి రాజు,పిట్టల శ్రీను,తోగారి రామారావు,పత్రి రమేష్, మేకల రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## నేటి ఆందోళన విజయవంతం చేయాలి




**బెల్లంపల్లి, సెప్టెంబర్ 14, (జనంసాక్షి):** అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగ ంగా సోమవారం చేపట్టనున్న ఆందోళన విజయవంతం చేయాలని సీఐటీయూ అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు భానుమతి, రాజమణి పిలుపునిచ్చారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి ఉద్యోగుల సమస్యల పరిష్కరించాలని, పీఎం శ్రీ నిదులను అంగన్వాడి కేంద్రాలకు కేటాయించాలని , ప్రీ ప్రైమరీ ని అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహించాలనే డిమాండ్‌తో జిల్లా కేంద్రంలో ఉదయం 10:30 గంటలకు ఉంటుందన్నారు. లక్ష్మి టాకీస్ నుండి రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకట్ స్వామి ఇంటి వరకు ర్యాలీ, ప్రదర్శన, ఇల్లు ముందు ధర్నా కార్యక్రమం ఉంటుందన్నారు. జిల్లాలోని అంగన్వాడీ ఉద్యోగులు అందరు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈసమావేశంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్, బెల్లంపల్లి సిఐటి మండల కన్వీనర్ చల్లూరి దేవదాస్ పాల్గొన్నారు.

# ఓడేడు వాగు బ్రిడ్జి నిర్మాణం ప్రజల కలగానే మిగిలిపోతుంది సిపిఐ ఎంఎల్. జయశంకర్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్



**టేకుమట్ల సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం గరిమిళ్ళపల్లి పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడు మధ్యలో ఉన్నటువంటి మానేరు వాగు ప్రతి సంవత్సరం వర్షాకాలం వచ్చిందంటే రెండు జిల్లాల ప్రజలు అటు పోవాలన్నా ఇటు రావాలన్నా ప్రాణాలు అరిచేతుల పెట్టుకోవా ల్సిందే ఓడేడు గర్మిళ్లపల్లి మధ్యలో ఉన్నటువంటి మానేరు వాగు విస్తృతంగా రావడంతో ఇంద్రమ్మ ఇండ్లకు ఇసుక తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లు అందులోనే ఉండిపోయినవి మానేరు వాగును సందర్శించడం జరిగింది . 2016 సంవత్సరంలో 49 కోట్లతో బ్రిడ్జి నిర్మాణం కోసం శంకుస్థాపన చేసిన కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం సరిపడే బడ్జెట్ లేక పాలకుల నిర్లక్ష్యం మూలంగా మధ్యలోనే ఆగిపోయినది బ్రిడ్జి పూర్తి కాలేదు రెండు జిల్లాల ప్రజలు రాకపోకలు ఇబ్బందులు ఇబ్బందులు పడుతున్నారు ప్రతి వర్షాకాల సీజన్లో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని పోవాల్సిందే ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన ఎక్కడ వేసిన గొంగడి అక్కడే చందంగా బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించకుండా ఉన్నాయి . ఇప్పుడున్నటువంటి ప్రభుత్వమైన రెండు జిల్లాల పాలకులు స్పందించి నిర్మాణ పనులు చేపట్టే విధంగా ఎక్కువ మొత్తంలో బడ్జెట్ కేటాయించి బ్రిడ్జి పనులు ప్రారంభించి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేస్తా ఉన్నాను జిల్లా ఉన్నతాధికారులు సందర్శించినారు తక్షణమే ప్రభుత్వాన్ని నివేదిక పంపి బ్రిడ్జి పనులు ప్రారంభించే..దిశగా ప్రజల కోరికను నెరవేర్చాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలనిఅన్నారు రాజు పాల్గొన్నారు.

## కాలువకు మరమ్మత్తులు చేయించిన మాజీ సర్పంచ్




**బెల్లంపల్లి, సెప్టెంబర్ 14, (జనంసాక్షి):** బెల్లంపల్లి నియోజ కవర్గం నెన్నెల మండల కేంద్రం లోని కుమ్మరి వాగు ప్రాజెక్టు ఎడమ కాలువ పనికి రాకుండా పోవడంతో స్పందించిన నెన్నెల తాజామాజీ సర్పంచ్ తోట సు జాత శ్రీనివాస్ ఆదివారం బెల్లం పల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదే శాల మేరకు జేసీబీ పెట్టి మర మ్మత్తులు చేయించారు. కుమ్మరి వాగు ప్రాజెక్టు ఎడమ కాలువ ఆయక ట్టు సుమారు 50 ఎకరాల వరకు ఉంటుందని, కాని కాలువలు తుంగ గడ్డి, గుర్రపు డెక్క గడ్డితో కాలువ పూడుకు పొలాలకు నీరు అందే పరి స్థితి లేదని రైతులు స్థానిక తాజా మాజీ సర్పంచ్ ద్రుష్టికి తీసుకురాగా ఆయన ఎమ్మెల్యే ద్రుష్టికి తీసుకు వెళ్లి, వెంటనే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశంతో జేసీబీ ఏర్పాటు చేసి మర మ్మత్తులు చేయించారు. సమస్య పరిష్కారానికి కృషి చేసిన ఎమ్మె ల్యే గడ్డం వినోద్, సర్పంచ్ సుజాత శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# హాస్టల్స్ పై కలెక్టర్ దృష్టి సరించాలీ

## జాతీయ మానవ హక్కుల కమిటి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట రాజయ్య




**భూపాలపల్లి, సెప్టెంబర్ 14 (జనంసాక్షి):** జిల్లా లోని ప్రభుత్వ హాస్టల్స్ లో జరుగుతున్న అవకాతవకలు పలు సంఘటనల పై జిల్లా కలెక్టర్ దృష్టి సరించడం లేదు అని జాతీయ మానవ హక్కుల కమిటి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట రాజయ్య పేర్కొన్నారు. ఆదివారం రోజున జిల్లా ఎన్ హెచ్ ఆర్ సి కార్యాలయం లో జిల్లా అధ్యక్షులు తాటికంటి రవి కుమార్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తొట రాజయ్య విచ్చేసి మాట్లాడారు. జిల్లా లోని ప్రభుత్వం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ఇతరాత్ర హాస్టల్ పై జిల్లా కలెక్టర్ దృష్టి సారించడం లేదని హాస్టల్ లో పిల్లలు ఫుడ్ పాయిజన్ తో బాధ పడటం, విధ్యుత్ షాక్ కు గురికావడం, అదేవిధంగా అన్య మత బోధనాలకు హాస్టల్ విద్యార్థులు బలి అవుతున్న కూడా ఎటువంటి చర్యలు తీసుకోక పోవడం బాధాకరం. ఈ జిల్లా లలో ప్రభుత్వ యంత్రంగం నిమ్మకు నీరేత్తి నట్టు వ్యవహారించడం, హాస్టల్ లో పూర్తి స్థాయి లో వార్డెన్స్ లేకపోవడం ఇంచార్జ్ లుగా ఉన్న వార్డెన్స్ అధికారులను తప్పు ద్రోవ పట్టిస్తూ స్వంత కార్యాకలపాలు చేసుకోవడం సరియినా పద్ధతి కాదన్నారు. జిల్లా లోని ప్రతి ప్రభుత్వ హాస్టల్ వార్డెన్ తో పాటు సిబ్బందిని పూర్తిస్థాయిలోప్రక్షాళన చేయాలనీ కొరారు. లేని పక్షంలో జాతీయ మానవ హక్కుల కమిటి ఆధ్వర్యంలో పిల్లల ఆరోగ్యం గా మానసికంగా వేదనకు గురి చేస్తున్న ప్రతి ఒక్క అధికారిని కోర్టు మెట్లు ఎక్కిస్తామని వారు హేచ్చరించారు. జాతీయ మానవ హక్కుల కమిటి ఆధ్వర్యంలో సరియైన బుద్ధి చెప్పక తప్పపదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర శోషల్ మీడియా కమిటి సభ్యులు అమృత అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు సంగెం రాజేందర్, జిల్లా సహాయ కార్యదర్శి శిలపాక నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితుని పరామర్శించిన బలరాం జాదవ్

**నెరడిగొండ సెప్టెంబర్14(జనంసాక్షి):** మరొకరి బాధను తన బాధగా భావించి తెలిస్తే చాలు అక్కడ వాలిపోతారు బలరాముడు. సిరికొండ మండలం సోన్ పల్లి గ్రామానికి చెందిన భాజాపా మండల అధ్యక్షులు అమోల్ కి ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రీమ్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లో చికిత్స జరిగిందనే విషయం తెలుసుకున్న రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ ఆదివారం రోజున హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు.



## కాంగ్రెస్ నాయకున్ని పరామర్శించిన నాయకులు



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 14, (జనంసాక్షి):** బెల్లంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బిరుదుల వెంకటేష్ (బుజ్జన్న) కుటుంబాన్ని ఆదివారం టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి, 13వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ బండి ప్రభాకర్ పరామర్శించారు. బుజ్జన్న కుమారుడు సాయి వరుణ్ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని సాయి వరుణ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బుజ్జన్నను ఆయనను ఓదార్చారు. వారి వెంట యూత్ కాంగ్రెస్ నాయకుడు అవినాష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ జడ్పీటీసీకి ఎమ్మెల్యే రేవూరి నివాళి




**పరకాల, సెప్టెంబర్ 14 (జనంసాక్షి):** పరకాల మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన పరకాల మాజీ జడ్పీటీసీ సిలివేరు మొగిలి అనారోగ్యంతో మృతిచెందగా, వారి కుటుంబాన్ని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరామర్శించారు. వారి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండల హడుప్సా బెస్ట్ టీచర్స్ అవార్డు గ్రహీతలు

- **ఎస్.ఆర్.కె స్కూల్ సంధ్యారాణితో పాటు కొండబత్తిని రాజేశం, పి. సంధ్యారాణి, మౌనిక**




**భీమదేవరపల్లి సెప్టెంబర్14(జనంసాక్షి) :** హనుమకొండ జిల్లా అన్ ఎయిడెడ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా వ్యాప్తంగా హడుప్సా పాఠశాలల ఉపాధ్యాయులకు ఉత్తమ టీచర్ అవార్డు ఇవ్వనైనది. ఈ సందర్భంగా ఆదివారం భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ ఎస్ ఆర్ కె పాఠశాల నుండి సంధ్యారాణి,వంగర బాలాజీ స్కూల్ నుండి కొండబత్తిని రాజేశం, ముల్కనూర్ న్యూ మాడల్ స్కూల్ నుండి పి. సంధ్యారాణి,కొత్త కొండ సిలోయం స్కూల్ నుండి మౌనిక బెస్ట్ టీచర్ అవార్డు లు హడుప్సా అధ్యక్షులు తక్కల్లపల్లి బుచ్చిబాబు, ప్రధాన కార్యదర్శి సంతోష్ రెడ్డి, కోశాధికారి శంకర్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా మండల హడుప్సా సభ్యులు కాశిరెడ్డి ఆదిరెడ్డి,దస్తరి ఉమామహేశ్వర్, బేరే యాదగిరి, కొండబత్తిని మల్లేశం, గంప సురేష్ ఉత్తమ టీచర్స్ అవార్డు గ్రహితులను అభినందించారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**నడికూడ, సెప్టెంబర్ 14 (జనంసాక్షి):** నడికూడ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో1992 బి93వ సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం రోజున నడికూడ మండల కేంద్రంలో ఆత్మీ య సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరించుకొని ఆనాటి మధుర జ్ఞాపకాల నీగు ర్తుచేసుకుని ఆనందంగా ఆప్యాయంగా గడపారు. ఈ సందర్భంగా ఉపాధ్యా యుడు ఎక్కటి సురేష్ రెడ్డి నీ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులు దురిశెట్టి చంద్రమౌళి,రాజేశ్వర్ రావు,రామచందర్, ఈశ్వరి,కల్పన,విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి 10లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలి

**గూడూరు,సెప్టెంబర్14(జనంసాక్షి):** రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఇద్దరు రైతులకు ఒక్కొక్కరికి 10 లక్షల గ్రేషియా ప్రకటించాలని బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్, మండల వర్కింగ్ ప్రసిడెంట్ జలగం సంపత్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మాజీ ఎంపీ మాలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ ఆదేశాల మేరకు గూడూరు మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గూడూరు మండలం దుబ్బగూడెం గ్రామ పంచాయతీకి చెందిన ఇద్దరు రైతులు దారవాత్ వీరన్న,బానోత్ లాల్య యూరియా కోసమని ఉదయాన్నే బొద్దుగొండ రైతు వేదికకు వెళుతున్న క్రమంలో ప్రమాదావశత్తు జగన్నాయకులగూడెం దగ్గర రోడ్డు ప్రమాదంలో మృతి చెందటం చాలా బాధాకరమని,వీరి మృతికి ఈ రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని వారు డిమాండ్ చేశారు. మృతుల కుటుంబాలకు స్థానిక ఎమ్మెల్యే మురళీ నాయక్,ఎంపీ బలరాం నాయక్, బాధ్యత వహించి వారి కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవాలని బిఆర్ఎస్ మండల పార్టీ పక్షనా డిమాండ్ చేస్తున్నామని అన్నారు.రైతులు నెల రోజుల నుండి యూరియా కోసం తల్లాడిల్లుతుంటే కనీసం అధికార పార్టీ నాయకులు,ప్రజా ప్రతినిధులు కానీ రైతుల కాడికి వచ్చి మాట్లాడిన దాఖలాలు లేవని,ఇటీవల కొత్తగూడ మండలంలో యూరియా బస్తాలు దొరకలేదనే మనస్థాపంతో ఆవేదన చెందిన రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య కు పాల్పడిన సందర్భాలు ఉన్నాయని, రైతులకు యూరియా అందించడంలో ప్రభుత్వం విఫలం చెందిందని, తెలంగాణ రైతంగానికి రాష్ట్ర ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాబోయే రోజులలో రైతులకు సరిపడు యూరియా



అందించి,రైతులు వేసుకున్న పంటలను కాపాడాలని,ఏజెన్సీ మండలమైన గూడూరులో 20గ్రామాలు ఏజెన్సీ గ్రామాలే.బీసీ,ఓసీ,ఎస్సీ వారికీ పట్టాలు లేవని, పట్టాలు లేని రైతులకు ఆధార్ కార్డుపై యూరియాను అందించాలని అన్నారు.అదేవిదంగా గత బిఆర్ఎస్ పాలనలో రైతులు ఎవరు యూరియా బస్తాల కోసం ఇబ్బందులు పడలేదని,అందరికి సరిపడు యూరియాను అందించిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులను పట్టించుకోవడం లేదని,రైతులు యూరియా కోసం నాన్న తంటాలు పడుతుంటే రైతులపై చిత్త శుద్ధి ఉంటే వారికీ సరిపడు యూరియాను అందించాలని,మరీ మంత్రులు ఎం చేస్తున్నట్టు,మంత్రులకు సిగ్గు చేటు ఉంటే రాజీనామా చేయాలనీ వారు అన్నారు. ఈకార్యక్రమంలో అరే వీరన్న, వాంకుడోత్ కటార్ సింగ్,మాజీ కో-ఆప్షన్ సభ్యులు ఎండీ రహీం,మాజీ సర్పంచ్ రమేష్ చీదురు హరీష్,మాలోత్ రాజారామ్, మండల కుమార్,దోమ వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట డివిజన్ కన్వీనర్‌గా సాదు నరసింగరావు

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 14 (జనంసాక్షి):** అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం నర్సంపేట డివిజన్ కన్వీనర్ గా చెన్నారావుపేట గ్రామానికి చెందిన సాదు నరసింగరావును ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ లీగల్ అసోసియేషన్ బార్ కౌన్సిలింగ్ వ్యవస్థాపక అధ్యక్షులు, సుప్రీంకోర్టు, హైకోర్టు అడ్వకేట్ డాక్టర్ ప్రశాంత్ ఆదేశాల మేరకు నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జి నర్మెట యాదగిరి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోరపూడి భాస్కర్ రావు, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు రవి కిరణ్ ల చేతుల మీదుగా నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ గా సాదు నర్సింగరావు, కో కన్వీనర్ గా సింగారపు బాబుల కు నియామక పత్రాలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు పని చేయాలని అవినీతి అక్రమాలకు తావులేని సమాజం కోసం కృషి చేయాలని సూచించారు. అనంతరం సాదు నరసింగరావు





మాట్లాడుతూ నా పై నమ్మకంతో ఈ పదవిని ఇచ్చిన రాష్ట్ర, జిల్లా, డివిజన్ కమిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ చిరంజీవి, జిల్లా ప్రధాన కార్యదర్శి సునీత, ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు కొమ్ముల దిలీప్, నాగరాజు, చెన్నారావుపేట మండల అధ్యక్షురాలు గంగిడి కవిత రెడ్డి, నెక్కొండ మండల అధ్యక్షులు బొమ్మర యాదాద్రి, మండల ప్రధాన కార్యదర్శి మాదారపు శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు కత్తి స్వామిగౌడ్, గ్రామ అధ్యక్షులు తీగల అశోక్ కుమార్, అరిగెల కుమారస్వామి, కుసుమ ఆమని, మేకల సుధ, మంజుల, పాల్గొన్నారు.

## బతుకమ్మ పండుగ లోపు సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపడతాం

- **నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

**చెన్నారావుపేట, సెప్టెంబర్ (జనంసాక్షి):** మండలంలోని ఎల్లాయగూడెం గ్రామం మాధవనగర్ కాలనీ వాసులు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని ఆదివారం కలిసి కాలనీలో సీసీ రోడ్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నామని వేడుకున్నారు. దీంతో వెంటనే స్పందించిన ఆయన బతుకమ్మ పండుగ లోపు సీసీ రోడ్లు వేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మాధవనగర్ కాలనీ మహిళలు, పెద్దలు, కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ, క్లస్టర్ ఇంచార్జి కేతిడి వీరారెడ్డి, వరంగల్ జిల్లా యువజన కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ రూపిక శ్రావణ్ కుమార్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, దళిత రత్న పోతరాజు నర్సయ్య, ఎల్లాయగూడెం గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ మగ్గిడి సాంబయ్య, గ్రామ కార్యదర్శి టేకుల సాయి బాబు, దాసరి సాంబయ్య, గడికొప్పుల సాంబయ్య, దాసరి రాజు, కాలేపాక ఎల్లస్వామి, రూపిక సుమన్, సింగారపు బాబు, మాధవనగర్ కాలనీ మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



## సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో వైద్యశిబిరం

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 14, (జనంసాక్షి):** బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలం మైలారం గ్రామంలో ఆదివారం సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. న్యూరో ఫిజీషియన్ ఎస్ నవీన్ కుమార్, న్యూరో సెక్రటెస్ట్ లక్ష్మణ్, జనరల్ ఫిజీషియన్ ప్రియాంక, తిరుపతి, రాజు, మెడికో మెడికేర్ ఆసుపత్రి వైద్యుడు మహేందర్ రెడ్డి, జే హారిక వైద్య పరీక్షలు నిర్వహించారు. గ్రామంలోని 250 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో సత్యసాయి సేవాసమితి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస రావు, రాష్ట్ర సంస్థ ప్రతినిధి పాపిరెడ్డి, స్థానిక పెద్దలు హరీష్ గౌడ్, మల్లగౌడ్, ప్రకాష్ రావు, మండల కన్వీనర్ సేని వెంకన్న, మండలంలోని వివిధ భజన మండలి ఇంచార్జిలు, సేవాదళ్ సభ్యులు, మహిళా విభాగ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం చరిత్ర పాఠ్యాంశాలలో చేర్చాలి

- సీపీఐ పార్టీ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి




**భీమదేవరపల్లి సెప్టెంబర్ 14 (జనంసాక్షి) :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం చరిత్ర పాఠ్యాంశాలలో చేర్చాలి.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ప్రపంచ చరిత్రలో లిఖించదగినదని అ పోరాటాన్ని ముస్లిం,హిందూ యుద్ధం లాగా విష ప్రచారం చేస్తున్న వారికి దానిపై మాట్లాడే అర్హత లేదని సీపీఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి పేర్కొన్నారు.భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లో ఆదివారం అంబేద్కర్ కూడాలి వద్ద సీపీఐ మండల కార్యదర్శి ఆదరీ రమేష్ ఆధ్వర్యంలో జరిగిన పోరాట వారోత్సవాలలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు తెలంగాణ లో నైజాం రాజుల నిరంకుశ పాలనలో వెట్టి చాకిరి భూస్వాముల అరాచకాలకు వ్యతిరేకంగా రైతులు తిరుగుబాటు చేశారని ఆ ఉద్యమానికి బద్దం ఎల్లారెడ్డి, రావి నారాయణరెడ్డి,మక్దుం మొయినుద్దీన్ నేతృత్వం వహించారని బిక్షపతి గుర్తుచేశారు. ఈ పోరాటంలో 4,500 మంది కమ్యూనిస్టులు బలి కాగా, 3 వేల గ్రామాలను విముక్తి చేసి పేద ప్రజలకు 10 లక్షల ఎకరాలను భూస్వాముల వద్ద నుండి స్వాధీన చేసుకుని పేదలకు పంచినట్లు తెలిపారు. సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఆదరీ శ్రీనివాస్ మాట్లాడుతూ దున్నేవానికి భూమి అన్న నినాదం దేశవ్యాప్తంగా వ్యాపించిందని,ఈ చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలని డిమాండ్ చేశారు.తెలంగాణలో ఏ గ్రామమైనా,ఏ ప్రాంతమైన ఆ పోరాటాన్ని నడిపించిన సీపీఐ పార్టీనే,ఆనవాళ్ళు ఇప్పటికీ ఉన్నాయి.ఇతరులు చేసే అబద్ధ ప్రచారాన్ని మానుకోవాలని అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంచాల రమాదేవి, సుంచు కుమారస్వామి, బోడ బాలరాజు,సన్నీల రవి,కవంపల్లి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం



నూగూర్ వెంకటాపురం సెప్టెంబర్ 14(జనంసాక్షి): ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రం లో ఆదివారం విశ్రాంతి భవన ఆవరణలో బిజెపి మండల అధ్యక్షులు రామేళ్ల రాజశేఖర్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు ప్రతీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. 17వ తేదీన మండలంలో మోడీ పుట్టినరోజు సందర్భంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయాలని అన్నారు.యువ మోర్చా నమో మారథాన్ 25/9/2025 ప్రవాస్ కార్యక్రమం ద్వారా మొక్కలు నాటడం02/10/2025 మహాత్మా గాంధీ లాల్ బహదూర్ శాస్త్రి చిత్రాలకు పుష్పాంజలి మొదలగు కార్యక్రమాలు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమాలు విజయవంతం కావడానికి ప్రతీ కార్యకర్త చురుకుగా పాల్గొనాలని విజయవంతం చేయాలని సమావేశంలో తీర్మానించారు. జిల్లాకౌన్సిల్ నెంబర్ బొల్లె సునీల్, మండల ప్రధాన కార్యదర్శులు సాధనపల్లి విజయకుమార్, ఈ కార్యక్రమం లో నోముల శ్రీకిషన్ మండల ఉపాధ్యక్షులు తోట సతీష్,మండల సెక్రెటరీ కోకిల శ్రీను ఉపాధ్యక్షులు మట్టి రమేష్, వైస్ ప్రెసిడెంట్ గార ఆదినారాయణ,మండల కార్యదర్శి ఆలం కృష్ణారావు, కుంజ నరేంద్ర నాగేంద్రబాబు, పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరలేదనే సొసైటీ చైర్మన్ల తొలగింపు

- మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



**పరకాల, సెప్టెంబర్ 14 (జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీలో చేరలేదనే నెపంతో సొసైటీ చైర్మన్లను తొలగించడం దుర్మార్గపు చర్య అని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.ఆదివారం హనుమకొండలోని వారి నివాసంలో నియోజకవర్గంలోని పలువురు ప్రాథమిక సహకార సంఘం చైర్మన్లతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ అగస్ట్ నెల 14వ తేదీన ప్రాథమిక సహాకార సంఘాల పాలకవర్గ పదవి కాలం పొడిగించిన రోజు నుండే ఇతర పార్టీలకు చెందిన చైర్మన్లను కాంగ్రెస్ పార్టీలో చేరాలని అధికార పార్టీ నాయకులు,అధికారులు ఒత్తిడి తెచ్చినా పార్టీ మారని చైర్మన్లను పొంతనలేని సాకులతో తొలగించడం ఈ ప్రభుత్వ నిరంకుశ పాలనకు నిదర్శనమన్నారు.ఎన్నికల ప్రచారంలో 2 లక్షల వరకు రుణాలు తీసుకున్న రైతులు ఎవ్వరు చెల్లించద్దని కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రుణాలు మాఫీ చేస్తామని ప్రగల్బాలు పలికిన సీఎం రేవంత్ రెడ్డి మాటలు నమ్మి రైతులు రుణాలు చెల్లించకుండా ఉన్నారు.ఇప్పుడు అదే సొసైటీ పాలకర్గంలో 2 లక్షలలోపు అప్పు ఉన్న సభ్యులను రుణాలు బాకీ ఉన్నారని తొలగించడం విడ్డురంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఎంత మంది రైతులకు రుణాలు మంజూరు చేశారో తెలపాలని అన్నారు.దమ్ముంటే ఇప్పుడున్న పాలకవర్గాలను రద్దు చేసి ఎన్నికలకు వెళ్లాలని సవాలు విసిరారు.అధికార పార్టీ నాయకుల మెప్పుకోసం అధికారులు పాలవర్గాలను బెదిరింపులకు పాల్పడడం సబబు కాదన్నారు. ఎన్నికల్లో గెలిచే సత్తాలేకనే పార్టీ మారాలని ఒత్తిడి చేస్తున్నారని అన్నారు.ఓటమి భయంతోనే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఎన్నికలు నిర్వహించే దమ్ములేదనీ, వ్యవసాయానికి సరిపడా యూరియా అందివ్వలేని చేతకాని ఈ ప్రభుత్వానికి రైతుల ఉసురు తాకడం ఖాయమన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక సహకార సంఘాల చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

# నూతన రేషన్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలి

- యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కందిక ప్రవీణ్ కుమార్



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 14(జనంసాక్షి):** నూతన రేషన్ కార్డులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కందిక ప్రవీణ్ కుమార్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన రేషన్ కార్డులను ఆదివారం మండల కేంద్రంలోని నెంబర్ 1 కాలనీలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కొత్త రేషన్ కార్డులు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డికి రుణపడి ఉంటామని ఈ సందర్భంగా ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆకులపెల్లి అనూష, పసునూరి మమత, మీస మానస, చింత సునీత, అనుముల ఆగమ్మ, చిలుక సుమ, ఈసంపెల్లి సౌందర్య, కన్నం పూజిత, సాధు శిరీష, బొమ్మకంటి స్వప్న, కూస కల్యాణి, వేల్పుల దీవెన, కన్నం రమాదేవి, సాధు శిరీష, బొల్లెపల్లి భవాని, జంగిలి మౌనిక, ఇసంపల్లి ఐలయ్య, పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మంచి మెజార్టీ సాధించాలి

**నర్సంపేట. సెప్టెంబర్ 14 (జనంసాక్షి):** నర్సంపేట మండలంలో స్థానిక సంస్థల సన్నాహక సమావేశం రాజేశ్వరరావు పల్లె చంద్రయ్య పల్లె .గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు కత్తి కిరణ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించనైనది ఆయన మాట్లాడుతూ త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని బలోపేతం చేసి అత్యధిక స్థానాలను కైవసం చేసుకోవాలని అన్నారు కార్యకర్తలకు పిలుపునిచ్చారు కావున ప్రతి కార్యకర్త నిబద్ధతతో పనిచేసే పార్టీ గెలుపుకు సహకరించాలి కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని అన్నారు అలాగే ఈ రెండు గ్రామాలలో నూతనంగా గ్రామ పార్టీ అధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఆయన పేర్కొన్నారు రాజేశ్వరరావు పల్లె గ్రామ పార్టీ అధ్యక్షునిగా బొజ్జ కృష్ణంరాజు వర్కింగ్ ప్రెసిడెంట్ గా కీసరి అజయ్ మరియు చంద్రయ్య పల్లె గ్రామ పార్టీ అధ్యక్షునిగా భాషా బోయిన పాపయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎడెల్లి రాజిరెడ్డి గార్లను ఎన్నుకోవడం జరిగింది. ఈ రెండు గ్రామాలలో పూర్తి కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గజ్జిరాజు మండల వర్కింగ్ ప్రెసిడెంట్స్ పెండ్యాల మధు. మండల పార్టీ ఉపాధ్యక్షులు బొజ్జ ఐలయ్య. దౌడు భాస్కర్. కార్యదర్శులు యర్నం మోహన్. జర్పుల బద్రు రెండు గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి ముఖ్య నాయకులు కార్యకర్తలు ఈ సమావేశంలో పాల్గొన్నారు



# బేతేస్త ప్రార్థన మందిరంలో బాల్యవివాహాలను వ్యతిరేకిస్తూ ప్రార్థనలు

- కోఆర్డినేటర్ తిరుపతి శాస్త్రాల

**భూపాలపల్లి, సెప్టెంబర్ 14 (జనంసాక్షి):** భూపాలపల్లి పట్టణ కేంద్రం లో గల భేతిస్త ప్రార్థన మందిరం ఫాదర్ రాజ్వీర్ చే బాల్యవి వాహాలను వ్యతిరేకిస్తూ జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ సహాయ ఎన్జీవో ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. బావి భారత నిర్మాణం కావాలంటే బాల్యవివాహాలను ఆపాలని అందుకు ప్రపంచ వ్యాప్తంగా 39 దేశాలు బాల్యవివాహాల నిర్మూలన కోసం సెప్టెంబర్ 13 నుండి 14 తేదీలలో మత గురువులచే, హిందూ ఆలయ ప్రోహితులచే, ప్రధాన మజీద్ మౌలానాలచే, బాల్యవివాహాలను చేయమని చేయనివ్వ మని బాల్యవివాహాల నిరోధక చట్టం 2006 ప్రకారం శిక్షార్హులు అవతారని తస్మాత్ జాగ్రత్త అంటూ తెలపడం జరిగింది అనంతరం బాల్యవివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞలు చేశారు ఈ కార్యక్రమంలో ఫాదర్ పలువురు మత పెద్దలు సోషల్ మోబ్లైజర్ సామల శ్రీలత పాల్గొన్నారు.



# సమ్మె బాటలో సిబ్బంది... కిచెన్‌లో గరిట పట్టిన వార్డెన్



**మంగపేట సెప్టెంబర్ 14 (జనంసాక్షి):** గిరిజన సంక్షేమ వసతి గృహాల్లో పని చేస్తున్నటువంటి దినసరి వేతన ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని గత 3రోజులుగా సమ్మె చేస్తున్న విషయం తెలిసినదే. ఈ తరుణంలో తిమ్మంపేట ఎస్టిబిటిలో విద్యార్థులకు వంట చేసే సిబ్బంది విధులకు రాకపోవడంతో విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులకు గురికా కుండ హాస్టల్ వార్డెన్ మంకిడి లింగయ్య స్వయంగా తానే వంట వండి వి ద్యార్థులకు పెడుతున్నారు. తిమ్మంపేట ఎస్టిబిటి దినసరి వేతన వర్కర్లు సమ్మెబాట పట్టి విధులకు హాజరుకాకుండా హాస్టల్ గేటు ముందునే సమ్మెలో కూర్చున్నారు.

# 25వ జిల్లా స్థాయి సబ్ జూనియర్ కబడ్డీ టోర్నమెంట్ ప్రారంభం



**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 14 (జనంసాక్షి) :** హనుమకొండ జిల్లా స్థాయి 25వ కబడ్డీ బాల, బాలికల సబ్ జూనియర్ టోర్నమెంట్ సెలక్షన్స్ మాణిక్యాపూర్‌లో ఆదివారం యువసేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రారంభించారు.అనంతరం బహుజన నాయకుడు చెప్యాల ప్రభాకర్ కు చిత్రపటానికి ఘన నివాళులు అర్పించి.బాలబాలికల కబడ్డీ టోర్నమెంట్ ను ప్రారంభించారు.ఈ టోర్నమెంట్ కు తాళ్లపల్లి కుమారస్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అజీజ్ ఖాన్ హాజరయ్యారు.భీమదేవరపల్లి మండల అధ్యక్షులు వేల్పుల వెంకటస్వామి, జోన్ సెక్రటరీ పచ్చునూరి సునీల్, జోన్ చైర్మన్ మాచర్ల కుమార్‌తో పాటు కేతిరి లక్ష్మారెడ్డి, తాళ్లపల్లి రాజయ్య, అనపురం శ్రీనివాస్ పాల్గొన్నారు. యువసేన యూత్ అసోసియేషన్ గాంధీనగర్, అంబేద్కర్ పోదుపు సంఘం గాంధీనగర్ ఆధ్వర్యంలో పోటీలు ప్రారంభమయ్యాయి.

# సెప్టెంబర్ 20 లోగా ఓపెన్ స్కూల్

## అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోవాలి



**గణపురం, సెప్టెంబర్ 14 (జనంసాక్షి):**తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పదవ తరగతి ఇంటర్ మీడియట్ కోర్సుల్లో దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 20 లోగా అవకాశం ఉందని ఈ అవకాశాన్ని ఆసక్తిగల అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని మండల కేంద్రంలోని శాంతినికేతన్ ఉన్నత పాఠశాల ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ పసునూటి రవి ఆదివారం తెలిపారు.ఎలాంటి అపరాధ రుసుము లేకుం డా గురువారం వరకు, అపరాధ రుసుముతో శుక్రవారం లోగా మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని సంబంధిత అర్హత పత్రాలను అధ్యయ న కేంద్రంలో అందజేయాలని సూచించారు.పూర్తి వివరాలకు 99495 68522 సెల్ నెంబర్ ను సంప్రదించాలన్నారు.

# మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడి గా రాజయ్య



**నడికూడ, సెప్టెంబర్ 14 (జనంసాక్షి):** నడికూడ మండలం నర్సక్క పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొడపాక రాజయ్య నడికూడ మండల ఎస్సీ సెల్ గౌరవ అధ్యక్షుడి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నర్సక్కపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు వారికి శాల్వాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కొడెపాక రాజయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, పార్టీ ఇచ్చిన ఆదేశాలను తుచా తప్పకుండా పాటిస్తూ స్థానిక ఎన్నికల్లో మండలంలో అన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడానికి కృషి చేస్తానని,పదవి రావడానికి సహకరించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు, ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి, జిల్లా ముఖ్యనా యకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నర్సక్క పల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు జుక్క జువ్వ కుమారస్వామి,మండల కిసాన్ సెల్ అధ్యక్షులు గుర్రాల సాంబ రెడ్డి,మండల కోశాధికారి ఇందిరమ్మ కమిటీ సీనియర్ నాయకులు కొడెపాక ఐలయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బుర్ర సురేందర్ గౌడ్, సీనియర్ నాయకులు కొడెపాక రంగయ్య పాల్గొన్నారు.

# ఆర్ఎంపీలపై చర్యలు చేపట్టని జిల్లా వైద్య అధికారులు

**పర్వతగిరి, సెప్టెంబర్ 14 (జనంసాక్షి):** వైద్యులను దేవునితో పోలుస్తారు. అలాంటి వైద్య వృత్తికి కొందరు మెడికల్ ప్రాక్టీషనర్స్ (ఆర్ఎంపీ) లు మచ్చ తెస్తున్నారు. ప్రథమ చికిత్స చేయాల్సిన ఆర్ఎంపీలు ప్రజల అవసరాలను ఆసరాగా తీసుకుని వైద్యం పేరుతో అడ్డంగా దోచుకుంటున్నారు. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని నిబంధనలకు విరుద్ధంగా కొందరు ఆర్ఎంపీలు వైద్యం చేస్తుండగా మరికొందరు సరైన అనుమతులు లేకుండా క్లీనిక్లు నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా ఏకంగా పడకలను ఏర్పాటు చేసి రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. నిబంధనల ప్రకారం ఆర్ఎంపీలు కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చేయాలి. కానీ ఎండీ, ఎంబీబీఎస్, వైద్యుల తరహాలో వైద్యం చేస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఇటీవల గ్రామాల్లో ప్రజలకు చేసిన వైద్యం వికటించి అనారోగ్యం పాలు కావడంతో గ్రామస్తులు ఆర్ఎంపీలను హెచ్చరించినప్పటికీ వారి తీరు మారడం లేదు. నిబంధనలకు విరుద్ధంగా ఆర్ఎంపీల వైద్య సేవలు.. మండలంలో దాదాపు 50మందికి పైగా ఆర్ఎంపీలు ఉన్నారు. వీరు ప్రాథమిక చికిత్స మాత్రమే చేయాలి. ప్రథమ చికిత్స కేంద్రానికి ఎలాంటి పేరు పెట్టకూడదు. అతని పేరు కూడా డాక్టర్ అని రాసుకోకూడదు. కట్లు కట్టడం, సెలైన్ ఎక్కించడం, ఇంజక్షన్లు వేయడం చేయకూడదు. గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లలకు వైద్య చికిత్సలు చేయకూడదు. రక్త పరీక్షలు చేయడానికి ల్యాబ్, చికిత్స కోసం పడకలు ఏర్పాటు చేయకూడదు. అలాగే షుగరు, రక్తపరీక్షలతోపాటు స్కానింగ్ తీసుకోవాలని ఎలాంటి సిఫారసులు చేయకూడదు. కానీ వీటన్నింటికి విరుద్ధంగా ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని కొందరు ఆర్ఎంపీలు వైద్యం పేరుతో దోచుకుంటున్నారు. నిరుపేదలను అడ్డంగా దోచుకుంటున్న ఆర్ఎంపీలు.. ఆర్ఎంపీలు నిబంధనలకు విరుద్ధంగా వైద్య సేవలందిస్తున్నారు. వర్ష కాలం కావడంతో గ్రామీణ ప్రాంతాల్లో, తండాల్లో ప్రజలకు టైఫాయిడ్, మలేరియా, డెంగీ, ఇతర వ్యాధుల బారిన పడుతున్న సమయంలో ఆర్ఎంపీలు వైద్యం చేస్తున్నారు. ఇటీవల కొందరు పట్టణ ప్రాంతాల్లోని పలు ప్రైవేటు ఆసుపత్రుల్లో కొంత కాలంగా పనిచేసిన వ్యక్తులు తర్వాత గ్రామీణ ప్రాంతాల్లో ఆర్ఎంపీలుగా అవతారం ఎత్తుతున్నారు. అరకొర వైద్యం చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. అలాగే రక్తమూత్ర పరీక్షలు చేయించుకోవాలని ల్యాబ్ టెక్నిషియన్లతో పర్సంటేజీలు మాట్లాడుకుని రోగులను దోచుకుంటున్నారు. జిల్లా కేంద్రంలోని ప్రైవేటు ఆసుపత్రుల వైద్యులతో కుమ్మక్కై రోగులను రెఫర్ చేస్తూ బిల్లులో 20 శాతం నుంచి 30 శాతం వరకు కమీషన్లు తీసుకుంటున్నారు. ఆర్ఎంపీల తతంగం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు తెలిసి కూడా చర్యలు తీసుకోకపోవడం ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని మండల ప్రజలు మండిపడుతున్నారు. అర్హతకు మించి వైద్యం అందించవద్దని హెచ్చరించినప్పటికీ కొందరు ఆర్ఎంపీల తీరులో మార్పు రాలేదని తెలిపారు. చర్యలు చేపట్టని జిల్లా వైద్య శాఖ: జిల్లా అధికారుల ఆదేశాల మేరకు పలు ఆర్ఎంపి ప్రథమ చికిత్స కేంద్రాలపై దాడులు నిర్వహిస్తామని మండలంలోని కొందరు ఆర్ఎంపీలు అధిక మొత్తంలో దోసులు వాడుతున్నట్టు గుర్తించి నివేదిక తయారుచేసి జిల్లా అధికారులకు పంపిస్తామని జిల్లా అధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని, ఆర్ఎంపీలు కేవలం ఫస్ట్ఎయిడ్ మాత్రమే చేయాలి.

ఆర్ఎంపీలు నిబంధనలకు విరుద్ధంగా వైద్యం అందించవద్దని హెచ్చరింస్తామని, ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా వైద్యం అందిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. ఆర్ఎంపీలు నిబంధనల ప్రకారం ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపిన వైద్య అధికారులు జిల్లా వైద్య శాఖకు సంబంధించిన అధికారులు నివేదిక ప్రకారం చర్యలు చేపట్టకపోవడంలో ఆంతర్యమేమిటో అంతు చిక్కడం లేదు. స్థానిక ఆర్ఎంపీ వైద్యులు, జిల్లా వైద్య అధికారుల కనుసన్నలలో వైద్యం నిర్వహిస్తున్నారా? లేకపోతే చర్యలు చేపట్టకపోవడంలో ఆంతర్యం డబ్బు బలమా? లేక రాజకీయ బలమా? అన్నది అర్థం కానీ పరిస్థితి నెలకొంది.

# యూరియా కోసం రైతులకు తప్పని తిప్పలు

- యూరియా బస్తా కునిప్పు పెట్టి నిరసన వ్యక్తం చేసిన రైతులు



**శాయంపేట ,సెప్టెంబర్ 14 (జనంసాక్షి):** శాయంపేటమండలంలోని ప్రగతి సింగారం గ్రామంలో రైతులు తెల్లవారుజాము నుండే యూరియా బస్తాల కోసం ఆగ్రోస్ రైతు కేంద్రాల వద్ద వేచి ఉండాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . చిన్న, సన్న కారు రైతులకు బస్తాలు దొరకడం లేదని, భూస్వాములకు వారికి తెలిసిన వారికి బస్తాలు ఎక్కువగా ఇస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఆదివారం అగ్రోస్ రైతు కేంద్రం కు 450 బస్తాలు లారీలో రావడం జరిగింది. ఈ 450 బస్తాలలో 225 యూరియా బస్తాలు వసంతపూర్ కు మిగత 225 బస్తాలు శాయంపేటకు పంపిణీ చేయాల్సి ఉంది. కానీ వసంతపూర్ గ్రామ రైతులు 225 యూరియా బస్తాలు మాకు సరిపోవని 450 యూరియా బస్తాలు ఉంటేనే సరిపోతాయని లారీని శాయంపేటకు పోనివ్వకుండా రైతులు అడ్డుకున్నారు. విషయం తెలుసుకున్న శాయంపేట ఎస్సై పరమేశ్వర్ రైతులతో మాట్లాడి రెండు రోజుల్లో 225 యూరియా బస్తాలు కేవలం వసంతాపూర్ రైతులకు మాత్రమే పంపిణీ చేపిస్తానని హామీ ఇవ్వడంతో రైతులు శాంతింపజేసి లారీని శాయంపేటకు తరలించారు. వసంతపూర్ గ్రామంలో వరి సాగు ఎక్కువగా ఉందని, వరి పంట పొట్ట దశకు వచ్చిందని యూరియా అందకపోవడంతో పంటలు ఏపుగా పెరగక దిగుబడి కూడా తగ్గిపోతుందని రైతులు వాపోతున్నారు.సరిపడ యూరియా బస్తా కోసం వసంతాపూర్ రైతులు యూరియా బస్తాకు నిప్పు పెట్టి నిరసన వ్యక్తం చేశారు.

# నర్సంపేట డివిజన్ లంబాడి జెఏసి నూతన కమిటీ అధ్యక్షులుగా బానోత్ లక్ష్మణ్ నాయక్ ఏకగ్రీవం



**నర్సంపేట. సెప్టెంబర్ 14 (జనంసాక్షి):** నర్సంపేట డివిజన్ లంబాడి జెఏసి నూతన కమిటీ అధ్యక్షులుగా బానోత్ లక్ష్మణ్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బానోతు లక్ష్మణ్ మాట్లాడుతూ... పార్టీలకు అతీతంగా రాగా ద్వేషాలు లేకుండా మంచి మ నసుతో లంబాడి జాతి బిడ్డలకు అన్యాయం జరుగుతున్న విషయాలపై ప్రసంగించే ఈ నర్సంపేట డివిజన్లో ఉండబడినటువంటి లంబాడి సోదరు లందరూ మేధావులు కార్మికులు కర్షకులు ఉద్యోగస్తులు ఉపాధ్యాయు లు విద్యార్థులు అందరూ ఈ యొక్క చేపట్టే ఉద్యమానికి మేము చేయూతనిచ్చి ఉద్యమాన్ని బలపరచాలని అందరం కలిసికట్టుగా పిడుగులు బిగించి ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో అజ్మీరా శంకర్ నాయక్, భూక్యా సమ్మయ్య, భూక్యా గోపాల్ నాయక్,భూక్యా మత్య, జాతి గాయకుడు బోడ కిషన్, దారావత్ కిషన్, భూక్య వెంకన్న,లావుడియా తిరుపతి నాయక్,కొర్ర శోభన్, వంకుడోతు స్వామి, భూక్య ప్రజకుమార్,జీవన్, బోడ శ్రీకాంత్ పాల్గొన్నారు.

# ఫోటో ట్రేడ్ ఎక్స్పో వాల్ పోస్టర్లు విడుదల

**చెన్నూర్ సెప్టెంబర్ 14 (జనంసాక్షి):** చెన్నూర్ పట్టణంలో స్థానిక సంతోషిమాత ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో చెన్నూర్ ఫోటో వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఫోటో ట్రేడ్ ఎక్స్ వాల్ పోస్టర్లు జిల్లా అధ్యక్షుల చేతుల మీదుగా విడుదల చేసినారు ఈనెల 19,20,21 తేదీల్లో హైదరాబాద్ లో ఓం కన్వెన్షన్ హాల్ లో జరగనున్న ఫోటో ట్రేడ్ ఎక్స్ పో వాల్ పోస్టర్లను మంచిర్యాల జిల్లా అధ్యక్షులు అప్పసు రామన్న ప్రధాన కార్యదర్శి పోతన వేణి తిరుపతి కోశాధికారి ముక్కెర శ్రీనివాస్ కుటుంబ భరోసా ఇన్చార్జి నూనె సురేష్ సదస్సును విజయవంతం చేయాలని కోరుతూ వాలు పోస్టర్లను ఆవిష్కరించారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ప్రతి వ్యక్తి ఫోటో మీద ఆధార పడాల్సిన అవసరం ఏర్పడిందని అన్నారు నూతన కెమెరాల గురించి నూతన ఏఐ ఆధునిక టెక్నాలజీ అనుగుణంగా ఫోటోగ్రాఫర్లు ఫోటోలను తీయడం నేర్చుకోవాలని సూచించినారు హైదరాబాదులో జరిగే ఫోటో వీడియో గ్రాఫర్ ఫోటో ట్రేడ్ ఎక్స్ పోను విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో చెన్నూరు మండల్ అసోసియేషన్ ఫోటో వీడియో పాల్గొన్నారు.



# తెలంగాణకు నిజమైన వారసులు కమ్యూనిస్టులే

- సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎండి యాకూబ్

**తొర్రూరు, సెప్టెంబర్ 14 (జనంసాక్షి):** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం భూమికోసం భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిందని, తెలంగాణకు నిజమైన వారసులు కమ్యూనిస్టులే అని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎం డి యాకూబ్ అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్స వాల సందర్భంగా ఆదివారం తొర్రూరు మండలంలో గుర్తురు, అమ్మపురం, గ్రామాలలో అమరవీరుల స్తూపాల కు పుష్పాంజలి ఘటించి సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ వారోత్సవాలను సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎండి యాకుబ్ లు సంయుక్తంగా మాట్లాడుతూ, భూస్వాములు, రజాకార్ల వెట్టిచాకిరీ నీ ఎదిరించి సామాన్య ప్రజల్లో కమ్యూనిస్టు పార్టీ రగిలించిన చైతన్యంతో రైతులు నడిపిన నాటి పోరాటం చారిత్రాత్మ కమైన దని అన్నారు. నాటి పోరాటం వల్ల 10 లక్షల ఎకరాల భూములను పేదలకు పంచిన చరిత్ర కమ్యూనిస్టులదని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ పోరాటం ద్వారా 3 వేల గ్రామ ల లో గ్రామ స్వరాజ్యాలు ఏర్పాటయ్యాయి అని వారు తెలిపారు.ఆ పోరాటంలో,దొడ్డి కొమరయ్య షోయబుల్లాఖాన్, పి.సుందరయ్య,ముగ్ధుమ్ మోహిఉద్దీన్, మల్లు స్వరాజ్యం లాంటి వారు వీరోచిత పాత్ర పోషించారని గుర్తు చేశారు.ఆర్థిక అసమానతలకు వ్యతిరేకంగా సామాజిక, కులవివక్ష కు వ్యతిరేకంగా ఆ పోరాటం నేర్పిన అనుభవాలతో నేటి ప్రజలు దేశ సంపదలో సమాన వాటా కొరకు కుల,మతాలకు అతీతంగా,కేంద్ర రాష్ట్ర పాలకులు ఇచ్చిన వాగ్దానాల అమలుకోసం పోరాడాలని సూచించారు. ఆనాటి పోరాటం తో ఏమాత్రం సంబంధం లేని నేటీ బిజేపీ, ఆర్ ఎస్ ఎస్ సంస్థలు ముస్లిం పాలకులకు వ్యతిరేకంగా హిందువులు చేసిన పోరాటంగా చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 17 వతేదీ వరకు వాడవాడలా ఈ వాస్తవాలు చెప్పాలని,ఆనాటి సామాన్య ప్రజలు,



కమ్యూనిస్టు పార్టీ చేసిన త్యాగాలను ఈ నాటి యువతకు తెలియజెప్పాలని కోరారు. నాటి పోరాట ఫలితంగానే తెలంగాణలో ఇప్పటికి అనేక ఉద్యమాలు కొనసాగుతున్నాయని అన్నారు. కేంద్రంలో బిజెపి రాజకీయ ప్రయోజనాల కోసం నాటి చరిత్రను వక్రీకరిస్తూ రెండు సినిమాలు విడుదల చేసి ప్రజలను తప్పుదోవ పట్టించి ఎలక్షన్లలో ఓటర్లను దండుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 17 చరిత్రలో ఏం జరిగింది దాని ప్రాధాన్యత ఏమిటి ఎందుకు ఇంత వివాదాస్పదమవుతుందో ఇవన్నీ లోతుగా పరిశీలించాలని బిజెపి ఆర్ఎస్ఎస్ తప్పుడు ప్రచారాన్ని ఎండగడుతూనే సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 17 కు వారసులు కమ్యూనిస్టులేనని సాయుధ పోరాటం లక్ష్యాలు ఇంకా నెరవేరలేదని ఆ నెరవేర్చే బాధ్యత ఈ తరం పై ఉందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ తోరూర్ మండల నాయకులు , డోనక దర్గయ్య, మర్కా సాంబయ్య, గుద్దేటి సాయిమల్లు, ఉమగాని యాకయ్య, కొత్త వెంకట్రెడ్డి, కొమ్మనబోయిన యాకయ్య, పున్నం సారయ్య, దొమ్మటి సోమయ్య, ఎండి మై పాషా, మార్క సుధాకర్ , యాసారపు వెంకన్నతదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ వుడ్ పాఠశాలలో ముందస్తు

## బతుకమ్మ వేడుకలు



**మహదేవపూర్ సెప్టెంబర్ 14 (జనంసాక్షి):** గ్రీన్ వుడ్ కాన్సెప్ట్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలను కరస్పాండెంట్ చీర్ల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు. సింగిల్ విండో చైర్మన్ చల్లతిరుపతిరెడ్డి. సీఐ వెంకటేశ్వర్లు. ఎస్ఐ పవన్ కుమార్. ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ పండుగ అనేది ఆడండుచులకు ముఖ్య విశిష్టతమైన పండుగని. ఆడపడుచులు బతుకమ్మను తీరుక పువ్వులతో పేర్చి ఆట ఆటలతో అంగరంగ వైభవంగా జరుపుకుం టారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి. మాజీ ఎంపీటీసీ ఆకుతోట సుధాకర్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కట్కం అశోక్.కదర్ల నాగరాజు. పాఠశాల ఉపాధ్యాయిని. ఉపాధ్యాయులు. విద్యార్థులు. విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

**తొర్రూరు , సెప్టెంబర్ 14 (జనంసాక్షి):** తొర్రూరు లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ డాక్టర్ సూర్నం రామ నర్సయ్య కుమారుడు డాక్టర్ రోహిత్ పుట్టిన రోజు సందర్భంగా ఆదివారం తొర్రూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేపట్టారు. పట్టణంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో అల్పాహారం విత్తరణ, ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు ప్రోటీన్ పౌడర్ 50 డబ్బాలు, అల్పహార వితరణ చేసి పండ్లు పంపిణీ చేశారు. షుగర్ బిపి టెస్టులు చేసి,గర్భిణీ స్త్రీలకు అవగాహన సదస్సు నిర్వహించారు. మేతురాజు పల్లి ప్రభుత్వ పాఠశాలలో సౌండ్ సిస్టం, బొడ్లాడ గ్రామంలో 20 మంది పేద మహిళలకు చీరలు, గ్రామపంచాయతీ సిబ్బందికి టవల్స్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కిరణ్ కుమార్, ఆర్ సి దామెర సరేష్, జెర్సీ చిదిరాల నవీన్, క్లబ్ సెక్రటరీ ముడుపు రవీందర్ రెడ్డి, ట్రెజరర్ వజినపల్లి శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ బోనగిరి శంకర్, మున్నూరు కోటయ్య, పెద్దవంగర క్లబ్ మాజీ అధ్యక్షుడు ఎదునూరి శ్రీనివాస్, డాక్టర్ శంకర్, డాక్టర్ మిరాజ్, డాక్టర్ ప్రియాంక, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేటి ఎమ్మార్వో కార్యాలయ ముట్టడిని విజయవంతం చెయ్యాలి

- మడిపల్లి శ్యాంబాబు మాదిగ
- ఎమ్మార్పీఎస్,ఎమ్మెస్పీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇంచార్జ్

**రేగొండ,సెప్టెంబర్ 14(జనంసాక్షి):** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నేడు జరగబోయే ఎమ్మార్వో కార్యాలయం ముట్టడిని ప్రతి ఒక్కరు బాధ్యతగా విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇంచార్జ్ మడిపెల్లి శ్యామ్ బాబు మాదిగ పిలుపునిచ్చారు. మండలంలోని లింగాల గ్రామంలో మండల ఇంచార్జ్ దోర్నాల రాజేందర్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు వృద్ధులకు 2వేల నుండి 4వేలు,వృద్ధులకు 4 వేల నుండి 6వేల వరకు పెన్షన్లు పెంచి ఇస్తామని మాట ఇచ్చి రెండు సంవత్సరాలు గడిచిన ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా దాట వేసే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన మాట తప్పిన రేవంత్ సర్కార్ కు నిరసనగా ఈనెల 15 న కాటారం మండల తహసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడించాలని డిమాండ్ చేశారు. దానికి మద్దతుగా రేగొండ మండలంలో ఉన్నటువంటి అన్ని గ్రామాల నుండి వికలాంగులు,వృద్ధులు, వితంతువులు,బీడీ,గీత,నేత నూతన పెన్ష



న్ దారులందరూ పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు చావడి సంతోష్,మోర్ బిక్షపతి, వికలాంగులు బింగి నవ్య,పశువుల భద్రయ్య,వృద్ధులు గుండెబోయిన రాజయ్య,కొల్లూరి లక్ష్మి, వితంతురాలు పల్నాటి సరోజన, చేరిక విమల,మోటే స్వరూప, ఒంటరి మహిళ పేరాల అనిత పాల్గొన్నారు.

# యువత నిషేధిత పదార్థాలకు బానిస కావొద్దు

- డి.ఎస్.పి సూర్యనారాయణ

**మహదేవపూర్ సెప్టెంబర్ 13 (జనంసాక్షి):** పలిమెల మండల కేంద్రంలో ఆదివారం రోజున కాటారం డిఎస్పి సూర్యనారాయణ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంట్రాక్ట్ లో భాగంగా పలిమెల గ్రామ ప్రజల సమక్షంలో ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ. నిషేధిత పదార్థాలైన గుడుంబా గంజాయి గుట్కాలను ప్రోత్సహించవద్దని యువత చెడు వ్యసనాలకు బానిస కాకూడదని ఒకవేళ ఎవరైనా విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే యువత బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను ఆరోదించాలని తెలిపారు. అదేవిధంగా నెంబర్ ప్లేట్ లేని వాహనాలను నడిపితే జరిమానా విధించడం జరుగుతుందని గ్రామ ప్రజలకు సూచించడం జరిగింది. అలాగే రాబోయే స్థానిక ఎలక్షన్లలో ఎలాంటి గొడవలకు తావు లేకుండా ప్రశాంతంగా జరుపుకోవాలని సమస్యలు ఏవైనా ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని పరిష్కరించడానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. 15 లీటర్ల గుడుంబాను పట్టుకొని సీజ్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మహదేవపూర్ సిఐ వెంకటేశ్వర్లు. పలిమల ఎస్సై జే రమేష్. మహదేవపూర్ ఎస్సై పవన్ కుమార్ .సెకండ్ ఎస్ఐ శశాంక్. కాళేశ్వరం ఎస్సై తమాషా రెడ్డి సివిల్ సీఆర్పీఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి : సెట్రిక్

- పలు గ్రామాల్లో అంబేద్కర్ సంఘం నూతన కమిటీల ఏర్పాటు

**మంగపేట సెప్టెంబర్ 14(జనంసాక్షి):** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిం చాలని ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు సెట్రిక్ అన్నారు. ఆదివారం తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ కమిటీల ఆదేశాల మేరకు అంబేద్కర్ సంఘం మండలా ధ్యక్షుడు ఏంపెల్లి వీరాస్వామి అధ్యక్షతన మండలంలోని పలు గ్రామాల్లో అంబేద్కర్ సంఘం



నూతన గ్రామ కమిటీల ఏర్పాటుకు ముఖ్యఅతిథిగా వారు హాజరయ్యారు. మండలంలోని కమలాపురం, మంగపేట, తిమ్మంపేట, చెరుపల్లి, బోర్ నర్సాపూర్, నీలాద్రిపేట గ్రామ పంచాయతీలో పరిధిలో నూతన అంబేద్కర్ సంఘం గ్రామ కమిటీలను ఎన్నుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి గ్రామ గ్రామాన అంబేద్కర్ సిద్ధాంతాలను ఆశయాలను బలోపేతం చేసే విధంగా ముందుకు కొనసాగాలని వారు నూతన గ్రామ కమిటీలకు సూచించారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎడ్ల నరేష్, ఏటూరునాగారం సబ్ డివిజన్ అధ్యక్షుడు బసారికాని హరికృష్ణ, అంబేద్కర్ సంఘం నాయకులు బోడ రామచంద్రం, చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, జాడి రవి, జనగాం భాను, బసారికాని నాగార్జున్ పాల్గొన్నారు.

# 108 అంబులెన్స్ సిబ్బందికి సత్కారం

**కొత్తగూడ సెప్టెంబర్ 14 (జనంసాక్షి) :** మహబూబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని పొగళ్లపల్లి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ లో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించడం జరిగింది.108 అత్యవసర విభాగంగా 3 రోజులపాటు విధి నిర్వహణలో భాగంగా క్రీడా పిల్లలకు అందించిన సేవలను క్రీడా అధికారి వీర్యా నాయక్ గుర్తించి ఈ ఎంటి రాంబాబు పైలెట్ గోవర్ధన్ ను సత్కరించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.



# వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫోటో ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరణ



**ఏటూరునాగారం, సెప్టెంబర్ 14(జనంసాక్షి) :** తెలంగాణ ఫోటో మరియు వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 19,20,21 తేదీలలో నిర్వహించ తలపెట్టిన సంఘ బాధ్యులు అందించిన ఫోటో ఎక్స్పో పోస్టర్లను ఉమ్మడి వరంగల్ జిల్లా ఫోటో మరియు వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు గాదె లింగమూర్తి అందించిన వారి ఆదేశం మేరకు ఏటూరునాగారం మండల కేంద్రంలో మండల కమిటీ అధ్యక్షుడు చిదురాల వాసుదేవరావు ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి వరంగల్ జిల్లా ఫోటో మరియు వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం కార్య నిర్వాహక అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్ హాజరై పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాదు లో మన తెలంగాణ రాష్ట్ర ఫోటో మరియు వీడియో గ్రాఫర్ల వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చుకొని నిర్వహిస్తున్న ఫోటో ఎక్స్పోకు ఏటూరునాగారం డివిజన్ లోగల ఏటూరునాగారం, మంగపేట, గోవిందరావుపేట, తాడ్వాయి, కన్నాయిగూడెం, వాజేడు, వెంకటాపురం మండలాల లోని ఫోటో మరియు విడియో గ్రాఫర్లు అధిక సంఖ్యలో పాల్గొని ఫోటో ఎక్స్పోను సందర్శించి నూతనంగా మార్కెట్లోకి వస్తున్న కొత్త టెక్నాలజీని అందిపుచ్చుకొని వ్యాపార అభివృద్ధి లో ముందుండాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చిదురాల వాసుదేవ్, లోటపెటల. సర్వేశ్వరరావు, బోడ సారయ్య, బండి రమేష్, చిదురాల సాయి కృష్ణ, మడిగల సురేష్, క్రర్రీ రవి, గుండ్లపెల్లి కార్తిక్, కోడం వివేక్, భూక్య రవీంద్రనాథ్ ఠాగూర్ తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ వీరేశంకు కన్నీటి వీడ్కోలు

ప్రజల గుండెల్లో హత్తుకుపోయాడని వారు తెలిపారు. ఈనాటి ప్రభుత్వాలు కనీస ప్రజల అవసరాలు తీర్చలేని దౌర్భాగ్య పరిస్థితుల్లో పాలకవర్గాల తీరువుంది. నేటి బీజేపీ ప్రభుత్వం విదేశీ పెట్టుబడిదారులకు, భూస్వాములకి, కోటీశ్వరులకి ఊడిగం చేస్తుందని వారు దుయ్యబట్టారు.ప్రజల హక్కులను కాలరాస్తున్న క్రమంలో, ప్రశ్నించిన వారిని నిర్బంధిస్తు, ప్రజల ప్రాథమిక హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా హరిస్తున్నాయని, వాటికి వ్యతిరేకంగా పోరాడడమే ప్రతిఘటనా పోరాట యోధుడి లక్షణమని కామ్రేడ్ వీరేశం అన్నకి మనం ఇచ్చే నిజమైన నివాళి వారు అన్నారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి గుర్రం అజయ్, పి వై ఎల్ నాయకులు దేవి,లక్ష్మణ్,రాజు, రఘు, బర్ల నాగరాజు, పార్టీ నాయకులు భద్రాజి, మాచర్ల జంపయ్య, ఇక ఎర్రన్న, సాదా రాములు, కుమ్మరి కుంట్ల సదన్న,వట్టం సారంగపని తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య



**దస్తూరాబాద్, సెప్టెంబర్ 14 (జనంసాక్షి) :** పురుగుల మందుతాగి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల కేంద్రంలోని గోడిసీరియలలో చోటుచేసుకుంది. ఎస్ ఐ సాయి కుమార్, కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని గోడిసీరియల్ గ్రామానికి చెందిన కొంపల్లి నర్సయ్య(45) అనే వ్యక్తి ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడని అతనికి ముగ్గురు పిల్లలు ఉన్నారని తెలిపారు. గత కొంతకాలంగా కుటుంబ సమస్యల వల్ల మరియు ఆర్థికంగా ఇబ్బంది పడుతూ మానసికంగా బాధపడి మద్యానికి బానిసై తన ఇంటి వద్ద నిన్న 13.09.2025 రోజున పురుగులు మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేశాడని తెలిపారు. వెంటనే కుటుంబ సభ్యులు గమనించి నిర్మల్ గవర్నమెంట్ హాస్పిటల్ కి తరలించారు. చికిత్స పొందుతుండగా నరసయ్య నిర్మల్ గవర్నమెంట్ హాస్పిటల్ లో మృతి చెందాడని తెలిపారు. తన భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ తెలిపారు.

## లియాపి ఎనిమిదో ఈసీ మీటింగ్

**నర్సంపేట, సెప్టెంబర్ 14 ( జనం సాక్షి) :** నర్సంపేట పట్టణంలోని ఎల్ఐసి యూనియన్ లియాఫీ 1964 బ్రాంచ్ అధ్యక్షులు శ్రీ వి శ్రీహరి అధ్యక్షతన ఎనిమిదవ ఈసీ మీటింగ్. ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ మీటింగ్లో ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి వరంగల్ డివిజన్ అధ్యక్షులు శ్రీ పులి సుధాకర్ ఎల్ఐసి లో వస్తున్న మార్పులపై మన యూనియన్ చేస్తున్నటువంటి కార్యక్రమాలపై వివరించామన్నారు. అలాగే సభ్యత్వాలు జనరల్ బాడీ గురించి వివరించారు. మన సంఘం ఎన్నో పోరాటాలు చేసినట్టు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డివిజన్ ట్రెజరర్ డి ప్రభాకర్. డివిజన్ రెసిడెన్సి సెక్రెటరీ రాజ శ్రీనివాస రావు . డివిజన్ పొలిటికల్ ఎలక్షన్ కమిటీ చైర్మన్ ఏ వెంకటనారాయణ. బ్రాంచ్ గౌరవ అధ్యక్షులు మోహన్ రెడ్డి, లియాఫీ నాయకులు శ్రీ అబ్బు వెంకట్ రెడ్డి, బ్రాంచ్ సెక్రటరీ డి కరుణాకర్ . 45 మంది కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



# కబడీ టోర్నమెంట్‌కు 108 వైద్య సేవలు భేష్



**భీమదేవరపల్లి సెప్టెంబర్ 14:(జనం సాక్షి) :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మాణిక్యపూర్‌లో ఆదివారం కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించిన సందర్భంగా హనుమకొండ జిల్లా వైద్య అధికారి డా.అప్పయ్య ఆదేశాల మేరకు కబడ్డీ క్రీడా ఆటగాళ్ల భద్రత కోసం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. జిల్లా ఇన్‌చార్జి శ్రీనివాస్,వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రెహమాన్, సూచనలతో క్రీడా ప్రాంగణంలోనే 108 అంబులెన్స్‌ను ఏర్పాటు చేసి,వైద్య సేవలు అందజేశారు. క్రీడాకారులకు గాయాలు కావడంతో 108 అంబులెన్స్ సిబ్బంది.వంగర హాస్పిటల్ స్టాఫ్ వెంటనే వైద్య సహాయం అందించారు. ముఖ్యంగా ముల్కనూర్ 108 సిబ్బంది.ఈఎంఈ ఎం.శ్రీనివాస్, ఈఎంటి రవి,పైలట్ సంపత్ సమన్వయంతో గాయపడిన ఆటగాళ్లకు తక్షణ వైద్య సేవలందించారు. ప్రత్యేకంగా కాళ్లకు గాయాలు అయిన ఆటగాళ్లకు బాండేజీలు కట్టడం,శుభ్రపరచడం వంటి చికిత్సలు చేయడంతో వారు మళ్లీ ఆటలో పాల్గొనగలిగారు.క్రీడా మైదానంలో ప్రాణాపాయ పరిస్థితులు తలెత్తకుండా ఎప్పుడూ అప్రమత్తంగా ఉంటాం అని 108 సిబ్బంది తెలిపారు. వారి సేవలను అభినందిస్తూ గ్రామస్తులు, క్రీడాకారులు, టోర్నమెంట్ నిర్వాహకులు 108 సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో 108 సిబ్బంది.ఈఎంఐ ఎం. శ్రీనివాస్,ఈఎంటి రవి,పైలట్ సంపత్, ఏఎన్ఎం రఫత్,ఆశ కార్యకర్తలు కల్పన, భాగ్య,పాల్గొన్నారు.

## గౌడ పట్టణ కమిటీని సన్మానించిన గౌడ జర్నలిస్టులు



**గౌడ జర్నలిస్టులకు సన్మానం..**

**నర్సంపేట సెప్టెంబర్ 14 (జనం సాక్షి) :** వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణ గౌడ సంఘం నూతన కమిటీని నర్సంపేట గౌడ జర్నలిస్టులు సన్మానించారు.గౌడ పట్టణ కమిటీని ఇటీవల ఎన్నుకోగా ఆదివారం పట్టణ గౌడ జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం అధ్యక్షుడు కోల వెంకటేశ్వర్లు గౌడ్ ,ప్రధాన కార్యదర్శి మద్దెల శ్రీనివాస్ గౌడ్ తో పాటు కమిటీ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.అధ్యక్షుడు కోల వెంకటేశ్వర్లు గౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్తులు,సంఘం అభివృద్ధి కోసం ప్రతీ ఒక్క గౌడబిడ్డ పాటుపడాలని కోరారు.నర్సంపేట పట్టణ గౌడ సంఘం ఆధ్వర్యంలో అక్టోబర్ 4 నుండి 7 వరకు కంఠమహేశ్వర స్వామి సూరమాంబదేవి,రేణుక ఎల్లమ్మతల్లి జమదగ్ని బోనాల మహోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ ఉత్సవ కార్యక్రమాలను విజయవంతం చేయాలని వెంకటేశ్వర్లు గౌడ్ పిలుపునిచ్చారు.

నర్సంపేట పట్టణ జర్నలిస్టులను నూతనంగా ఎన్నికైన నర్సంపేట పట్టణ గౌడ సంఘం ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పట్టణ గౌడ సంఘం ఉపాధ్యక్షుడు గాదగోని సాంబయ్య గౌడ్,ఆర్థిక కార్యదర్శులు నాతి సదానందం గౌడ్,గిరగాని కిరణ్ గౌడ్,డైరెక్టర్లు తాళ్ళపెల్లి శ్రీనివాస్ గౌడ్,మొగలగాని సురేష్ గౌడ్,వేముల కృష్ణ గౌడ్, గిరగాని రమేష్ గౌడ్, నాగెల్లి ప్రమోద్ గౌడ్,చుక్క రవి గౌడ్,సంఘ సభ్యులు తాళ్ళపెల్లి చంద్రమౌళి గౌడ్, తాబేటి లక్ష్మణ్ గౌడ్,కోల చరణ్ గౌడ్,జర్నలిస్టులు కారుపోతుల విజయ్ కుమార్ గౌడ్,రడం శ్రీనివాస్ గౌడ్,బుర్ర వేణు గౌడ్, కందుల శ్రీనివాస్ గౌడ్,జూలూరి హరిప్రసాద్ గౌడ్,తడుక రమేష్ గౌడ్,వద్లకొండ పవిత్రన్ గౌడ్,వద్లకొండ రాజ్ కుమార్ గౌడ్, కొయ్యడి సనత్ గౌడ్,గోపగాని శోభన్ గౌడ్,బండారి సుమంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నిస్తే... విమర్శిస్తారా...!

- **బిఆర్ఎస్ పార్టీ మండల అధికార ప్రతినిధి బానోత్ నెహ్రు నాయక్**

**కొత్తగూడ సెప్టెంబర్ 14 జనంసాక్షి:** పంట ను బతికించుకోవడం కోసం రైతులు అహర్నిశలు క్యూ లైన్ లో నిలబడి యూరియా కోసం యుద్ధం చేస్తుంటే అధికార పార్టీ నాయకులకు కనబడటం లేదా అని బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి బానోత్ నెహ్రు నాయక్ విమర్శించారు. ప్రతిపక్ష పార్టీలపై మోపుతూ అధికార పార్టీ నాయకులు రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు.శనివారం కొత్తగూడ మండల కేంద్రం లో మల్లెల నర్సయ్య అనే రైతు యూరియా లేక పంట చేతికి రాదని మనస్తపం చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నం చేసుకుంటే కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రతిపక్షం పార్టీ అడ్డగోలు ప్రచారం చేస్తుందని ఆరోపించడం సరైనవిధానం కాదని అన్నారు. రైతు మల్లెల నర్సయ్య ను కుటుంబ సభ్యులు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు చేర్పించినప్పుడు రైతు మల్లెల నర్సయ్య స్వయంగా మీడియాకు యూరియా కొరత వల్లనే ఆత్మహత్యయత్నం చేసుకున్నట్లు తెలిపాడని అన్నారు.

## టియూడబ్ల్యూజె (హెచ్143) గూడూరు మండల నూతన కమిటీ ఎన్నిక

- **మండల అధ్యక్షులుగా షేక్ యాకుబ్, కార్యదర్శిగా బానోత్ రామన్న నాయక్ నియామకం**





**గూడూరు,సెప్టెంబర్14(జనంసాక్షి):** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ టియూడబ్ల్యూజె (హెచ్143)మండల అధ్యక్షులుగా షేక్ యాకూబ్, ప్రధాన కార్యదర్శిగా బానోత్ రామన్న నాయక్,లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఆదివారం గూడూరు మండల కేంద్రంలోని అరవింద హైస్కూల్ లో జరిగిన సంఘం సమావేశంలో టియూడబ్ల్యూ జె(హెచ్143) జిల్లా కన్వీనర్ మద్దినేని గుట్టయ్య కో- కన్వీనర్ గాడిపెల్లి శేఖర్ ల అధ్యక్షతన నూతన మండల కమిటీ ఎన్నికను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కోశాధికారిగా గడ్డల శ్రీనివాస్, కార్యదర్శులుగా మంగ మహేందర్,ఉపాధ్యక్షులుగా జిమ్మిడి సంతోష్,జిల్లా కమిటీ సభ్యులుగా కమటం సంతోష్ ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం నూతనంగా ఎన్నికైన షేక్ యాకూబ్ మాట్లాడుతూ తనతో పాటు సమాజంలో జర్నలిస్ట్ వృత్తి కత్తి మీద సాముల తయారైందన్నారు మండలంలో వివిధ పత్రికలు టీవీ ఛానల్ లో పనిచేస్తున్న ఎప్పుడు ఏ సహాయము కావాలన్నా నేను అన్ని విధాలుగా అందుబాటులో ఉంటానని అన్నారు.ప్రతి జర్నలిస్టు స్వలాభం కోసం కాకుండా సమాజ శ్రేయస్సుకు ఉపయోగపడే విధంగా వార్తలు రాయాలని వారు తెలిపారు. నూతనంగా ఎన్నికైన సంఘం బాధ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## మల్లూరు క్షేత్రంలో బిజెపి నేతల పూజలు



**మంగపేట సెప్టెంబర్ 14 (జనంసాక్షి) :** స్వయంభువు క్షేత్రం శ్రీ హేమాచల లక్ష్మీనర సింహస్వామి సన్నిధిలో బిజెపి నేతలు పూజలు నిర్వహించారు. ఆదివారం బిజెపి రాష్ట్ర కోశాధికారి వాసుదేవరావు, ములుగు జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా వారు చింతామణి జలపాతాళ వద్ద పుణ్య స్థానాలను ఆచరించి అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమా నిర్వహించి స్వామివారి గర్భాలయంలో వారి పేరు మీద అభిషేకం, అర్చన వంటి పూజ కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం వారికి స్వామివారి విశిష్టతలను వివరించి తీర్థ ప్రసాదలను అందజేసి ఆశీర్వచనం చేశారు. వీరి వెంట బిజెపి మండల శాఖ అధ్యక్షుడు రావుల జానకిరావు, మండల నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ముక్కామల రాజశేఖర్ శర్మ అర్చకులు కారంపూడి పవనా కుమార చార్యులు, ఏడునూతల ఈశ్వరచంద్ర రామానుజన్ శర్మ, ముక్కామల వెంకటనారాయణ శర్మ, అనిపెద్ది రాజీవ్ నాగశర్మ, ఆలయ సిబ్బంది సీతారాములు, లక్ష్మీనారాయణ, శేషు, అజయ్, గణేష్, నవీన్, నాగార్జున్, మహేష్, పుల్లయ్య లు పాల్గొన్నారు.